దొత్తివాగుపై తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసుకుంటున్న గిరిజనులు

డబ్బులు పోగు చేసి.. రోడ్డు నిర్మించుకుని

- కుటుంబానికి రూ.200 జమ చేసుకుని రోడ్డు నిర్మించుకున్న గిరిజనులు
- వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చి మరిచిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

పెంబి, డిసెంబర్ 21 : ఆదిలాబాద్ జిల్లా పెంబి మండలంలోని దొత్తివాగు ఆనుకుని యాపల్‌గూడ, రాంనగర్, సత్తుగూడ, నాయకపుగూడ గ్రామాలు ఉన్నాయి. ఈ నాలుగు గ్రామాల్లో దాదాపు 100 గడపలు ఉండగా.. 600 మంది గిరిజనులు నివసిస్తున్నారు. ఈ నాలుగు గ్రామాల ప్రజలు పెంబి మండల కేంద్రానికి రావాలంటే దొత్తివాగు దాటాలి. పంటలు అమ్ముకోవాలన్నా, ఇంట్లో సామగ్రి తీసుకోవాలన్నా వెళ్లలేని దుస్థితి. అంబులెన్స్ కూడా గ్రామాల్లోకి రావడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దొత్తివాగుపై వంతెన నిర్మిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. కానీ.. వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. దీంతో చేసేదేమిలేక యాపల్‌గూడ, రాంనగర్, సత్తుగూడ, నాయకపుగూడ గ్రామాల ప్రజలు ఐకమత్యంతో కుటుంబానికి రూ. 200 చొప్పున దాదాపు రూ.30 వేలకుపైఆ జమ చేసుకున్నారు. ఈ డబ్బులతో దొత్తివాగుపై తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసుకోవడానికి నడుంబించారు. శనివారం నాలుగు గ్రామాల ప్రజలు వాగులో బండలు వేసి తాత్కలిక రోడ్డు నిర్మించుకున్నారు. ఈ వంతెన మళ్లీ భారీ వర్షం కురిస్తే కొట్టుకుపోతుందని, ప్రభుత్వం స్పందించి వాగుపై శాశ్వత వంతెన నిర్మించి సమస్యను పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

బిల్లులు, వేతనాలు చెల్లించాలి

ధర్నా చేస్తున్న సీఐటీయూ ప్రధాన కార్యదర్శి సురేశ్, మధ్యాహ్న భోజన కార్మికులు

దస్తురాబాద్, డిసెంబర్ 21 : పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు ప్రభుత్వం చెల్లించాలని శనివారం దస్తురాబాద్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టారు. వారితో కలిసి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ తరహాలో ప్రభుత్వం నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు గుడ్లు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ మండల అధ్యక్షురాలు సత్తవ్వ, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎదులాపురం, డిసెంబర్ 21 : ఆదిలాబాద్‌లో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు టూ టౌన్ సీఐ కరుణాకర్‌రావు తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి భుక్తాపూర్ ఈద్గా మైదానం వద్ద కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. కలెక్టర్ చౌరస్తా నుంచి పంజాబ్ చౌక్ సోలే అభిషేక్ తన వాహనంపై వెళ్తున్నారు. నేతాజీ చౌక్ నుంచి భుక్తాపూర్‌కు ద్విచక్ర వాహనంపై సోహెల్, శ్రీకాంత్ వస్తున్నారు. ఈ క్రమంలో ఈద్గా మైదానం వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు రిమ్స్‌కు తరలించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ ఎస్సై విష్ణు ప్రకాశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన సోహెల్‌ను హైదరాబాద్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న చెట్టు తొలగింపు

భైంసాటౌన్, డిసెంబర్ 21: మీర్జాపూర్ రహదారి పై చెట్టు అడ్డంగా పడి ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గమనించిన రూరల్ సీఐ నైలు స్వయంగా చెట్టును పక్కకు జరిపారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా చెట్టును తొలగించిన సీఐని పలువురు అభినందించారు.

నిరుద్యోగ యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

దస్తురాబాద్, డిసెంబర్ 21 : నిరుద్యోగ యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ కౌశిక్ కోరారు. దస్తురాబాద్‌మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం డ్రీమ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో టాటా స్కైవ్, జీఎంఆర్ వరలక్ష్మి సమన్వయంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలపై ఉచిత శిక్షణ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్, సీసీ కెమెరాలు, టైలరింగ్, సోలార్ టెక్నీషియన్, బ్యాకింగ్ అండ్ ఫైనాన్స్, బేడ్ నర్సింగ్ వాటిపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం ఉంటుందన్నారు. పదో తరగతి పాస్, ఫేయిల్ అయిన వారు 18 నుంచి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మానస, ఏఈవో తిరుపతి, ఏపీఎం గంగాధర్, ఆపరేటర్ వేణు, డ్రీమ్స్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, చంద్రమోహన్, ఫౌండేషన్ల ప్రతినిధులు ప్రమోద్, రాజశేఖర్, ప్రతిమ ఫౌండేషన్ హెడ్ గీతారెడ్డి, ఆర్గనైజర్ అశోక్, నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలి

ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ(సిరికొండ), డిసెంబర్ 21: సిరికొండ ఎంపీ యూపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని శనివారం ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో సునీల్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో 105 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక అడ్జెస్ట్‌మెంట్ ఉపాధ్యాయుడు ఉన్నారన్నారు. ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు సాదీష్, రసూల్ పాల్గొన్నారు.

సూర్యగుట్ట ప్రాంతంలో పరిశీలన

భీంపూర్, డిసెంబర్ 21 : భీంపూర్ మండలం సరిహద్దు సూర్యగుట్ట చిట్టడవి ప్రాంతంలో శనివారం అర్లి(టి) సెక్షన్ అధికారులు స్థానికులతో కలిసి పరిశీలన చేశారు. ఇక్కడ ఒక కుక్కను పులి లేదా హైనా లాంటిది హతమార్చిందని స్థానిక గిరిజనులు శుక్రవారం వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎఫ్ఎస్‌వో మోహేశ్ , ఎఫ్‌డీవో రామేశ్వర్, గిరిజన పెద్దలు కుడిమెత గంగారాం, శంభు అడవిలో గాలించారు. ఆ ప్రాంతంలో పులి పద్మాసనం లాంటిది ఏది కనిపించలేదని, అది హైనా కావచ్చని అటవీ శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే టేకిడిరాంపూర్, కొజ్జన్‌గూడ, గుబిడి, సమీప మహారాష్ట్ర పింపర్‌షిండే గ్రామాల ప్రజలు ముందు జాగ్రత్తగా ఇద్దరు ముగ్గురు కలిసి చేన్లకు వెళ్తున్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని అధికారులు స్థానికులకు సూచించారు.

యువత క్రీడల్లో రాణించాలి

క్రికెట్ ఆడుతున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, డిసెంబర్ 21: విద్యార్థులు, యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం సొనాలలోని పార్డి(కే) గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. బ్యాటింగ్ చేస్తూ యువకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్డి(కే) చుట్టూ పక్కల గ్రామాల్లో కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎక్కువగా ఉంటున్నాయని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. వైద్యులతో మాట్లాడి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఎదులాపురం, డిసెంబర్ 21 : ఆదిలాబాద్‌లోని టీఎన్జీవో సెంట్రల్ గార్డెన్‌లో శనివారం సాయంత్రం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రాజాలింగు, డీపీఆర్‌వో తిరుమల, టీఎన్జీవో అధ్యక్షుడు అశోక్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వర్ణ, అధ్యక్షుడు జయంత్ కుమార్, రాకేశ్ పాస్టర్, చంద్రశేఖర్, సురేశ్, సాంసన్, జోయెల్, సుధాకర్, సతీశ్, సామ్యేల్, సాగర్ జాన్ గాబ్రియేల్, అజ్జు ఫాథర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 21 : విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలైన విద్యార్థి మసురే వీరేందర్ హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ సునీల్, కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రవెల్లిలోని భీంనగర్‌కు చెందిన మసురే సంతోష్, సుకేష్మ దంపతులకు చెందిన కుమారుడు వీరేందర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతిలో చదువుతున్నాడు. నవంబర్ 7న పాఠశాలకు వెళ్లిన విద్యార్థి వీరేందర్ బడి ఎగోట్టి స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి ఆడుతుండగా ఓ భవనంపై వేలాడుతున్న 11కేవీ విద్యుత్ వైర్లను ప్రమాదవశాత్తుగా ముట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబీకులు మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స అందించి, 108లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించి వైద్యం అందిస్తున్నారు. గాంధీ దవాఖానలో 44రోజులు ప్రాణాలతో పోరాడి పరిస్థితి విషమించడంతో శుక్రవారం తెల్లవారుజమున మృతి చెందాడు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

ఇసుక రవాణాను అడ్డుకోవాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 21 : నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జల, మైనింగ్ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ధేశించిన ప్రాంతాల్లో రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలను చేపట్టాలని తెలిపారు. వాగులు, నది పరీవాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్లు ఇసుక రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అనుమతులు ఇప్పించాలన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్య నేరం

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, డిసెంబర్ 21 : గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లాస్థాయి బహుళ సభ్యుల సముచిత అధికార కమిటీ లింగ నిర్ధారణ చట్టంపై శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావ్, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం, జిల్లా లీగల్ అథారిటీ సౌజన్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలోని ఆస్పత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా సరిహద్దులో మహారాష్ట్రకు దగ్గరగా ఉన్న మండలంలో సెక్స్ రేషియో తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విజిలెన్స్ ఏర్పాటుతోపాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చర్చించారు. అలాగే జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల్లో వచ్చే రిపోర్ట్స్ నవీకరించాలని, పొరపాట్లు జరిగినా, ఆ స్కానింగ్ కేంద్రంపై పోలీస్ శాఖ సహకారంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యంత్రాంగం తనిఖీలు నిర్వహించి పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఆస్పత్రులు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్ల పని తీరును, తనిఖీ పర్యవేక్షించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ కళాశాలల్లో లింగ నిష్పత్తి, లింగ వివక్షతపై అవగాహన సదస్సులు ప్రణాళిక ప్రకారంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో తనిఖీ సమయంలో నిర్దిష్ట ప్రశ్నావళి వంద మార్కులకు తయారు చేసి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని అన్ని ఆస్పత్రులు, ల్యాబ్‌లు, ఆయుష్ క్లీనిక్, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకొవాలని, నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్‌లో ఉద్రిక్తత

- సీఐ, ఎస్ఐ, పోలీసులకు గాయాలు

రాళ్ల దాడిలో గాయపడిన సీఐ భీమేశ్

ఆదిలాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ జిల్లాలో ఓ మైనర్ బాలిక కిడ్నాప్‌నకు సంబంధించిన గొడవను అడ్డుకునే ప్రయత్నంలో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. శనివారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌కు చెందిన ఏడో తరగతి బాలికను ఇంట్లో నుంచి 20 సంవత్సరాల యువకుడు తీసుకుపోయాడనే విషయం తెలియడంతో బాలిక బంధువులు యువకుని ఇంటికి తరలివచ్చారు. కిడ్నాప్‌కు పాల్పడిన యువకుడిని తమకు అప్పగించాలంటూ పట్టుపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆగ్రహంతో యువకుని ఇంటిలోని ఫర్నీచర్, ఇతర సామగ్రి ధ్వంసం చేశారు. పోలీసులు బాలిక బంధువులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆగ్రహంతో ఉన్న బాలిక బంధువులు పోలీసులతో వాగ్వాదానికి దిగి వారిపై రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో పోలీసు వాహనాల అద్దాలు ధ్వంసం కావడంతో పాటు ఇచ్చోడ సీఐ భీమేశ్, గుడిహత్నూర్ ఎస్ఐ తిరుపతితో పాటు మరో ఐదుగురు పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడిన సీఐ, ఎస్ఐలతో పాటు పోలీసులను చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. కిడ్నాప్‌కు పాల్పడిన యువకునితో పాటు బాలికను వైద్య పరీక్షల కోసం రిమ్స్‌కు తరలించారు. పోలీసు ఉన్నతాధికారులు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై ఆరా తీస్తున్నారు.

గాయపడిన ఎస్సై తిరుపతి

టీడీడీఏ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం సభ్యులు

ఎదులాపురం, డిసెంబర్ 21 : తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్(టీడీడీఏ) (వ్యవసాయ అధికారుల సంఘం) జిల్లా కార్యవర్గాన్ని శనివారం పట్టణంలోని ఫంక్షన్ హాలులో ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా సెంట్రల్ యూనిట్ హైదరాబాద్ నుంచి అధ్యక్షుడు సాల్మాన్ నాయక్, జనరల్ సెక్రెటరీ తిరుపతి, ఉపాధ్యక్షుడు డి.రామారావు, పబ్లిసిటీ సెక్రటరీ ఎస్.అనిల్ కుమార్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా చైర్మన్‌గా గణేష్ రాథోడ్, అధ్యక్షుడిగా జాదవ్ కైలాష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.ప్రమోద్‌రెడ్డి, కోశాధికారిగా ఎ.వివేక్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె.అరుణ, ఉపాధ్యక్షులుగా జి.సాయి తేజ్‌రెడ్డి, జి.రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎల్.రవితేజ, పబ్లిసిటీ సెక్రటరీగా రాథోడ్ శ్రద్ధా రాణి, కల్చరర్ అండ్ స్పోర్ట్స్ కార్యదర్శిగా టి.విశ్వనాథ్, సెంట్రల్ ఈసీ సభ్యులుగా విశ్వామిత్ర వెండి, ఇ.సంధ్యారాణి, జిల్లా ఈసీ సభ్యులుగా ఎండి సౌద్, జె.పూజ, ఎం.కృష్ణవేణిను ఎన్నుకున్నారు.

పురుగుల మందు తాగి ఇద్దరు ఆత్మహత్య

బేల, డిసెంబర్ 21 : సొంకాస్, డోప్టల గ్రామాలకు చెందిన ఇద్దరు శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై దివ్య భారతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సోంకాస్ గ్రామానికి చెందిన మెస్రం సచిన్(26) కొన్ని నెలలుగా కడుపువొప్పి భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే డోప్టల గ్రామానికి చెందిన మేకల విలాస్(41) మద్యానికి బానిసై శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమంచిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. తమ్ముడు దీపక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అత్తామామలు అరెస్ట్

ఎదులాపురం, డిసెంబర్ 21 : అత్తింటి వేధింపులు భరించలేక ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెందిన వివాహిత తస్లీమా ఫిర్దౌస్(26) ఈనెల 8వ తేదీన యాసిడ్ తాగింది. దవాఖానలో చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి అబ్దుల్ రషీద్ వన్ టౌన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తొమ్మిదో తేదీన భర్త ఎంఏ మతీన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా అత్తామామలు ఇంతియాజ్ పర్వీన్, ఎంఏ హకీమ్, ముగ్గురు ఆడపడుచులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న అత్తామామలు, ఆడపడుచులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ బి.సునీల్‌కుమార్ తెలిపారు.

శ్రీరాంపూర్ ఓసీపీ, ఆర్కే న్యూటెక్ గనులపై ఎండీటీ సమావేశాలు

శ్రీరాంపూర్, డిసెంబర్ 21 : శ్రీరాంపూర్ ఓసీపీ,ఆర్కే న్యూటెక్ గనులపై శనివారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమవేశాలు జరిగాయి. శ్రీరాంపూర్ ఓసీపీపై నిర్వహించిన ఎండీటీ సమావేశంలో జీఎం సూర్యానారాయణ, ఎస్ఓటూ జీఎం సూత్యనారాయణలు పాల్గొని మాట్లాడారు. సంస్థపై ఉద్యోగులకు పూర్తిగా అవగాహన కల్పించడం, సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు ఎండీటీ సమావేశాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం అరవిందరావు, ఎజీఎం మురళీధర్, డీవైజీఎం చిరంజీవులు, ఎస్ఈ కిరణ్‌కుమార్, పీవో శ్రీనివాస్, ఓసీపీ మేనేజర్ బ్రహ్మాజీ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, బద్రి బుచ్చయ్య, ఆకుల లక్ష్మణ్, మోతె లచ్చన్న, సీనియర్ పీవోలు శంకర్, సృజన్‌పాల్, శంకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్పీ

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:26 Yrs, 6 Ft, B.Tech., MS, SWE, USA, 200K P/A, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 5'9", M.Tech, IIT, Sr.Design Engineer, Bangalore, 27 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★క్షత్రియ:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 20 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:28 Yrs, 5'10", B.Tech., (NIT) SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★మున్నూరుకాపు:27 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★గౌడ్:28 Yrs, 6 Ft, B.Tech, Own Business, Hyd, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మిణ్: 28 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★హిందూ-మాల: 28 Yrs, 5'11', B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★ హిందూ-మాదిగ: 27 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 60,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ 2nd Match-రెడ్డి:34Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A 10 Cr. ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★ రెడ్డి:26 Yrs, 5'6", B.Tech, MS, USA, SWE, 140K P/A, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. (Now in India) 9030315599

★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:24 Yrs, 5'5", B.Tech., SWE, 20 Lakhs, Well Settled గల వధువుకు వరుడు కావలెను. 9701960229

★మున్నూరుకాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్:24 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 21 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9248064777

★యాదవ:25 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 70,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★Caste No Bar:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 27 Lakhs P/A, Well Settled (Only Dauther) వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★Hindu-మాల: 27 Yrs, 5'3" B.Tech, Sr. Design Engineer, Bangalore, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★Hindu-మాదిగ: 26 Yrs, 5'4", M.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

★మున్నూరుకాపు-Caste No Bar-2nd Match: 38 Yrs, 5'3", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

వేదికలు

★ ఫ్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. "మా సేవ" మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

వధువు కావలెను

★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857